# 266.

"నే నెల్లప్పుడు యెహోవాను సన్నుతించెదను" కీర్తనలు 34:11

పల్లవి: ఎల్లవేళలందు -కష్టకాలమందు
వల్లభుండ యేసు స్తుతింతున్
ఎల్లను నీవే నా కెల్లెడల
వల్లపడదే వివరింప

1. విమోచకుడా - విమోచన మీవే
రక్షకుడవు - నా రక్షణ నీవే ॥ఎల్ల॥

2. సృష్టికర్తవు - సహాయము నీవే
ఇష్టుడ వీవు - త్రిత్వము నీవే ॥ఎల్ల॥

3. జ్ఞానము నీవే - నా పానము నీవే
దానము నీవే - నా గానము నీవే ॥ఎల్ల॥

4. జ్యోతియు నీవే - నా నీతియు నీవే
ఆదియు నీవే - నా అంతము నీవే ॥ఎల్ల॥

5. నిత్యుడ నీవే - నా సత్యుండ నీవే
స్తోత్రము నీవే - నా నేత్రము నీవే ॥ఎల్ల॥

6. జీవము నీవే - నా దేవుడ వీవే
పావన మీవే - నా కావలి వీవే ॥ఎల్ల॥

7. కాంతియు నీవే - నా శాంతియు నీవే
సంతస మీవే - నా కంతయు నీవే ॥ఎల్ల॥